

# కలలో వినాయకుడు



ఈమధ్య కలలో వినాయకుడు కనిపించాడు. కనిపించినవాడు ఊరికే వూరుకోలేదు. నాతో ఇంటర్వ్యూ మొదలుపెట్టాడు. ఆయనకూ నాకూ జరిగిన సంభాషణ గుర్తున్నంతవరకూ ఇక్కడ ఇస్తున్నాను.

"ఏమయ్యా, రావి కొండలరావూ..."

"క్షమించండి స్వామీ... ఆరంభంలోనే ప్రూఫ్ తప్పులు... తమరు విద్యావేత్తలు, మహా పండితులు... తమరే ఇలా..."

"అవునయ్యా — తప్పు పలికాను. ఏం చెయ్యమంటావు ? భూలోకం వచ్చినా, అందులోనూ నీ కల్లోకి వచ్చానా — అంతే. మీ ప్రభావం. సర్లే — నువ్వేమిటి, సినిమాల్లో వేషాలు వేస్తావా ?"

"అవునండి. వెధవ వేషాలు తప్ప, తక్కినవి వేస్తూ వుంటానండి."

"హాస్యం చేస్తావుట."

"హాస్యం అన్నది చెయ్యకూడదండి — అది అలాగే రావాలండి. కాని, సినిమాల్లో చెయ్యవలసి వస్తున్నదండి."

"మీ జనం నవ్వుతారా ?"

"వీళ్లైనపుడు నవ్వుతారండి — లేకపోతే పక్కవాళ్లు కితకితలు పెడతారండి."

వెయ్యాలా ? అయితే కళ కోసం కాదన్నమాట నువ్వు నటించడం."

"కాదండి. పొట్టకోసమేనండి."

"మరి వేదికమీద ఉపన్యాసాల్లో 'కళ' అంటావే."

"అవి ఉపన్యాసాలు గదండి. చప్పట్లు కొట్టించుకోడానికి అలాగే మాట్లాడాలండి."

"అన్నీ అబద్ధాలన్నమాట."

"ఏం చేస్తామండీ, తప్పదు మరి !"

"నీకు నచ్చిన పాత్ర ఏది ?"

"నేను రోజూ అన్నం తినే స్టీలు పాత్రండి."

"నీ హాబీ ఏమిటి ? —"

"నిద్రపోవడం అండి."

"నిజం చెప్పు ?"

"నిజంగా అంతేనండి. అబద్ధం చెప్పమంటే మాత్రం — స్విమ్మింగ్, పెయింటింగ్, క్రికెట్, గిటారు నేర్చుకోడం, ఇంగ్లీషు సినిమాలు చూడ్డం."

"ఇంగ్లీషు సినిమాలు చూడవా—ఎంచేత?"

"అర్థం కావండి. కాని, చూసినట్టు చెప్పేస్తానండి. లేకపోతే నామోషీ."

"నీకు రోజా అభిమానుల దగ్గర్నుంచి

"నేను చూడలేదు గనక."

"అదేమిటి, సినిమాల్లో వుంటున్నావు — చూడవా ?"

"చూసినా అర్థంకావండి."

"నీకు సినిమా తీసే ఉద్దేశం వుందా ?"

"లేదండి."

"ఎంచేత ?"

"తీసుకొచ్చి ముంచడానికి నాకు డబ్బున్న స్నేహితులు, బంధువులూ లేరండి."

"నీ అభిమాన దర్శకులెవరు ?.. పోనీ, ఇతర భాషలవాళ్ల పేర్లు చెప్పు."

"సత్యజిత్ రాయ్, విలియమ్‌వైలర్, పోలాన్‌స్కీ మొదలైనవారు."

"ఎంచేత వీళ్లంటే నీకు అభిమానం ?"

"వాళ్ల సినిమాలేవీ చూడలేదు గనక."

"ఓరి — అన్నీ అబద్ధాలే."

"మీ ముందు నిజం చెబుతున్నాగదండి."

"పోవయ్యా - ఒక్కటే సందర్భ శుద్ధిగా లేదు. అనవసరంగా నా టైమంతా పాడు చేశావు."

"నాలుగు ఉండ్రాళ్లు తిని వెళ్లండి."

"ఇంకా నయం. గుండ్రాళ్లు తినమన్నావు కాదు. రేపెక్కడ నీకు షూటింగ్ ?"

"నా వేషం వేశావా ఎప్పుడైనా నువ్వు ?"

"లేదండి — మీలా నాకు అంత పొట్ట లేదండీ."

"లేకపోతే ఏమయ్యా, తగిలిస్తారు గా. తొండాలు కూడా తగిలిస్తారు. అవునూ, మీ సినిమాల్లో తొండం ఆడదేమయ్యా ?"

"అది అట్టతో చేస్తారండి. అందుకని కదల్దు."

"అంతా అట్టే. మా నాన్న వేషాలు వేసే వాళ్ల మెడల్లో పాములూ అట్టే. అవీ కదలవు."

"మీ తండ్రిగారిలాగా నిజం పాములు వేసుకుంటే, వెంటనే మీ కైలాసం వచ్చేయాలండీ. ఇంతకీ తమకేం కావాలి లంబోదరంగారూ ?"

"నిన్ను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. సమాధానం చెప్పు."

"చిత్తం."

"నువ్వు ఎన్ని సినిమాల్లో వేశావు ?"

"వేశానండి దగ్గర దగ్గర రెండొందలు."

"ఏం సాధించావు ?"

"ఏమీ లేదండి "

"మరెందుకు వేస్తున్నావు ?"

"పొట్టకూటికండి."

"నీకున్న చిన్న పొట్టకి ఇన్ని వేషాలు

ఉత్తరాలు వస్తూ వుంటాయా ?"

"రావండి. ఆర్నెల్లకొకటొస్తే గొప్ప."

"సినిమాలకి రాకముందు నువ్వేంచేసేవాడివి ?"

"రావడానికి ప్రయత్నాలు చేసేవాడినండి."

"మరి, నువ్వెక్కడో వుంటే, ఒక నిర్మాత వెతుక్కుంటూ వచ్చి నిన్ను బుక్ చేశాడని ఎక్కడో చదివాను."

"అబద్ధం అండీ, అలా రాయకపోతే పరువు తక్కువేమోనని - రాశానండి."

"నీకు నచ్చిన నటులెవరు ?"

"చెప్పనండి... చెబితే తక్కినవాళ్లకి కోపాలొస్తాయి. కావాలంటే హాలీవుడ్ నటుడి పేరు చెబుతానండి."

"చెప్పు"

"వియ్‌వన్నీ లిమ్రకావర్గ్."

"ఇదేమిటయ్యా — నేనెక్కడా వినలేదు."

"అవార్డు విన్నరండి. ఎక్కువ సినిమాల్లో వెయ్యలేదు."

"అవార్డు సినిమాలమీద నీ అభిప్రాయం ఏమిటి ?"

"ఏంలేదండి."

"ఏం ?"

"నిజానికి లేదండి. కాని, అవుట్‌డోరండి."

"ఎక్కడ ?"

"తెలీదండి."

"ఇప్పుడెన్ని సినిమాలున్నాయి ?"

"తెలుగులో పన్నెండు, కన్నడం, తమిళంలో ఇరవైఆరు."

"చాలా బిజీగా వున్నావన్నమాట."

"అవునండి — 1983 వరకూ డైరీ ఖాళీ లేదండి. మీరు మళ్లీ 84లో కనిపించండి."

"ఓర్నీ అబద్ధాలు కూలా."

"అమ్మోవ్."

"ఏం ?"

"ఈ కన్నంలోంచి ఏదో పరుగెత్తిందండీ."

"అది నా వాహనం — ఎలుకయ్యా బాబూ ..."

ఎలుకంటే నాకు భయం. ఆ భయంతో గట్టిగ ఓ కేక పెట్టి కళ్లు తెరిచాను. కల కరిగిపోయింది.

—రావి కొండలరావు